ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244
LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL
Regd. A-305

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఎలాంటు ద్వారా రు.	పోస్టు ద్వారా రు.	విహారం ద్వారా రు.
సంవత్సరానికి	30.60	30.00	38.00
అర్ధ సంవత్సరానికి	15.30	16.00	20.00
మూడు నెలలకు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111313

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాలమ్ 95 అం॥ వరకు కాలం	అం॥ 15	4.00
కంట్రాక్ట్ 100 అం॥ 12 నెలలకు	"	3.00
కంపెనీ, పెండ్లి, కోర్టు నోటీసులు	"	6.00
కంపెనీ అర్థవార్షిక వ్యాపారాలు	"	4.00

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
'ఆంధ్రభూమి'
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 6 : సంచిక 56 ★ సికింద్రాబాద్ 27-11-1965 శనివారం ★ 6 పేజీలు: 7 పైసలు

అక్రమ కాల్పులకు స్వస్తి చెప్పినప్పుడే తాష్కెంట్ చర్చలు సంభవం

భారత-పాక్ శిఖరాగ్ర సభకు అయూబ్ సుముఖంగా ఉన్నారనే వార్తపట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 26 [పిటిఐ, యుఎన్ఐ]

రష్యాలో ఏర్పాటయే సమావేశంలో భారత-పాక్ సంబంధాలపై చర్చలు జరపడానికి అయూబ్ సుముఖంగా ఉన్నట్టు వచ్చిన వార్తపట్ల ప్రధాని హర్షం ప్రకటించారు.

అయితే పోరాట విరమణ ఉల్లంఘనలకు పాకిస్తాన్ వ్యక్తి చెప్పాలనీ చర్చలకు అనువైన వాతావరణం వెలకొల్పాలనీ ఆయన సూచించారు.

పాకిస్తాన్ మంది అధికారులంగా సమాచారం అందనప్పటికీ, "పోరాట విరమణ మాటనను అంగీకరించి" గంటరపే వార్తా తమకు సంతోషం కలిగించినదని శాస్త్రి ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయనన్నారు.

"మన రెండు దేశాలు చిరకు శాంతియుతంగానే వర్ధిల్లవలసి ఉన్న దృష్ట్యాను, ప్రమత సంఘర్షణకు చిరకాలం కొనసాగించడం వాంఛనీయం కాని దృష్ట్యానూ" ఆ వార్త శుభప్రదమైనదని ఆయన చెప్పారు. సంఘర్షణ కొనసాగడం మనకు మాని పాకిస్తాన్‌కు కూడా మంచిదికాదు. పోరాట విరమణ ఉల్లంఘనలకు వ్యక్తిచెప్పడం ద్వారా చర్చలకు అవసరమైన వాతావరణం వెలకొల్పడం అవసరమని ఆయన అన్నారు.

ఇరు దేశాల సంబంధాలు మెరుగు పరచడానికి వారూ మనమూ గైకొనవలసిన చర్యలను గురించి పాకిస్తాన్ పరిశీలించాలి చర్చించవలసిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ఇరు దేశాల మధ్య స్నేహసంబంధాల ఏర్పాటుకు అని దారి తియగలవని ఆయన చెప్పారు.

పోరాట విరమణను పాకిస్తాన్ తీవ్రంగా ఉల్లంఘిస్తూనే ఉండడంవల్ల పరిస్థితి "గడ్డుగా" ఉన్నదని ఆయన అన్నారు. చర్చలు జరగాలంటే పోరాట విరమణ ఉల్లంఘనలు ఆగిపోవాలి. కాల్పుల ద్వారా హత్యాకాండ మన భూభాగంలోకి చొచ్చుకు రానిడం కొనసాగుతుంటే చర్చలు జరపడం కష్టమవుతుంది. అందువల్ల పోరాట విరమణను పాకిస్తాన్ పూర్తిగా పాటించాలి. అది కనక సుస్థిరమైతే సేనల ఉపసంహరణకు చర్యలు గైకొనవచ్చని ఆయన అన్నారు.

నిక్కిమ్, లడఖ్‌లలో పరిహద్దులను చైనా ఉల్లంఘిస్తూ ఉండడం వక్రమార్గానికి "చిహ్నం కాదనీ" దానిని మనం తేలికగా తోసివేయకూడదనీ ఆయన అన్నారు.

మనం చారిపరిహద్దులను ఉల్లంఘించడానికి ఎన్నడూ యత్నించలేదు. చారిని కవ్వించలేదు చైనా అటువంటి చర్యలకు ఎందుకు పాల్పడుతున్నదో అర్థంకావడం లేదు దాదాపు ప్రతిరోజూ ఈ ఉల్లంఘనలు జరుగుతూనే ఉన్నాయి కాబట్టి చైనా ఎంత శక్తివంతమైన దేశమైనప్పటికీ ఆ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మనం సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు.

సి. యల్. 480

పి.యల్ 480 పథకంక్రింద అమెరికా ఆహారధాన్యాలు సరఫరా చేయడానికి తనకు తెలిసినంతవరకూ ఎట్టి షరతులు పెట్టలేనని, అయితే మన దేశ శ్రేయస్సు దృష్ట్యా వాటిని తగ్గించి చివరకు దిగుమతులను ఆపివేయాలని శ్రీ శాస్త్రి చెప్పారు.

ఎంతకాలమని ఇతర దేశాలకు సహాయం చేస్తూ పోతామని సహాయం అందిచే ఏ దేశమైనా భావించడం సహజమనమే మన కొంతమంది పరిష్కరించుకోవాలి. ఆహార సరఫరా అధికమైన దృష్ట్యా పరిస్థితి నిరాశా జనకంగాలేదని ఆయన అన్నారు.

రాష్ట్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రుల సమావేశం ప్రారంభం

అసెంబ్లీ సీట్లు సోదా చేసింది పోలీసులుకారని స్పీకర్ వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ నవంబర్ 26

అసెంబ్లీలోని సీటును నిన్న సోదా చేసినది అసెంబ్లీ సచివాలయానికి చెందిన జాన్ అండ్ వార్డ్ సిబ్బందేనని పోలీసులు కాదనివారని విధంగా రోజూసోదా చేస్తూనే ఉంటారని స్పీకర్ శ్రీ బి. సంజీవరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో తెలియచేశారు.

సి. పి. దేవులు శాసన సభ్యులు స్పీకర్ సీటు సోదాచేశారని శ్రీ వంశా సత్యనారాయణ శ్రీ జి. పి. లాల్ గోపాల కృష్ణయ్య నిన్న స్పీకర్ దృష్టికి తీసుకురాగా, దానిపై దర్యాప్తు జరిపిన శ్రీ సంజీవరెడ్డి కేడివిధంగా చెప్పారు.

ఎటి ఆశాంక్షనీయమైన సంఘటనలు జరుగకుండా 1956 నుంచి ప్రతిరోజు క్షుణ్ణంగా సోదాచేస్తూనే ఉంటారని, ఒక సభ్యుడు సీటు వెనకాల గ్యాస్ కిట్ ఏదో సభాభవనాన్నంతటినీ సోదాచేస్తూఉంటారు అని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

శ్రీ వంశా సత్యనారాయణ నిన్న కొంచెం ముందుగా వచ్చినట్టున్నారు. వెళ్లలో సోదా జరుగుతుండగా వారిని పట్టుకొన్నారు. అని స్పీకర్ చెప్పగా అన్నారు.

తాను మామూలు వేళకే అంటే నిత్యం సభ్యులు సీట్ల వద్దనే జాన్ అండ్ వార్డ్ సిబ్బంది నిన్న కొంచెం ఆలస్యంగా వచ్చినట్టున్నదని శ్రీ సత్యనారాయణ సమాధానం చెప్పారు.

ఉద్యోగుల భీమా పథకం విస్తరణ

న్యూఢిల్లీ నవంబర్ 25

ఉద్యోగుల భీమా పథకాన్ని 1965 నవంబర్ 26వ తేదీ నుంచి కడపలో మాగుజరాతు రాష్ట్రంలో రాజ్‌కోట్ సంగారెడ్డి అలోమాకొత్తగా అమలుజరుపుతారు

న్యూఢిల్లీ, నవంబర్ 26 [పిటిఐ, యుఎన్ఐ]

రష్యాలో ఏర్పాటయే సమావేశంలో భారత-పాక్ సంబంధాలపై చర్చలు జరపడానికి అయూబ్ సుముఖంగా ఉన్నట్టు వచ్చిన వార్తపట్ల ప్రధాని హర్షం ప్రకటించారు.

అయితే పోరాట విరమణ ఉల్లంఘనలకు పాకిస్తాన్ వ్యక్తి చెప్పాలనీ చర్చలకు అనువైన వాతావరణం వెలకొల్పాలనీ ఆయన సూచించారు.

పాకిస్తాన్ మంది అధికారులంగా సమాచారం అందనప్పటికీ, "పోరాట విరమణ మాటనను అంగీకరించి" గంటరపే వార్తా తమకు సంతోషం కలిగించినదని శాస్త్రి ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయనన్నారు.

"మన రెండు దేశాలు చిరకు శాంతియుతంగానే వర్ధిల్లవలసి ఉన్న దృష్ట్యాను, ప్రమత సంఘర్షణకు చిరకాలం కొనసాగించడం వాంఛనీయం కాని దృష్ట్యానూ" ఆ వార్త శుభప్రదమైనదని ఆయన చెప్పారు. సంఘర్షణ కొనసాగడం మనకు మాని పాకిస్తాన్‌కు కూడా మంచిదికాదు. పోరాట విరమణ ఉల్లంఘనలకు వ్యక్తిచెప్పడం ద్వారా చర్చలకు అవసరమైన వాతావరణం వెలకొల్పడం అవసరమని ఆయన అన్నారు

ఇరు దేశాల సంబంధాలు మెరుగు పరచడానికి వారూ మనమూ గైకొనవలసిన చర్యలను గురించి పాకిస్తాన్ పరిశీలించాలి చర్చించవలసిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ఇరు దేశాల మధ్య స్నేహసంబంధాల ఏర్పాటుకు అని దారి తియగలవని ఆయన చెప్పారు.

పోరాట విరమణను పాకిస్తాన్ తీవ్రంగా ఉల్లంఘిస్తూనే ఉండడంవల్ల పరిస్థితి "గడ్డుగా" ఉన్నదని ఆయన అన్నారు. చర్చలు జరగాలంటే పోరాట విరమణ ఉల్లంఘనలు ఆగిపోవాలి. కాల్పుల ద్వారా హత్యాకాండ మన భూభాగంలోకి చొచ్చుకు రానిడం కొనసాగుతుంటే చర్చలు జరపడం కష్టమవుతుంది. అందువల్ల పోరాట విరమణను పాకిస్తాన్ పూర్తిగా పాటించాలి. అది కనక సుస్థిరమైతే సేనల ఉప

శాస్త్రితో చర్చలకు పాక్ అంగీకారం

మాస్కోలో భుట్టో ప్రకటన: కాశ్మీర్‌పై వైఖరి మార్చుకోరట

మాస్కో, నవంబర్ 25 [పిటిఐ]

భారత-పాకిస్తాన్ సంబంధాలగురించి చర్చలు జరపడానికై ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో పోలిస్తే భూభాగంలో ఎక్కడైనా సమావేశం కావడానికి ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ అంగీకరించగలరని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జుల్ఫికర్ అలీ భుట్టో నేడిక్కడ విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

విలేకరుల సమావేశానికి భారతీయ విలేకరులను ఆహ్వానించలేదు.

భారత-పాకిస్తాన్ సంబంధాలమధ్య తలెత్తిన సమస్యలు తాష్కెంట్‌లో జరగడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని భుట్టో అన్నారు

"కాశ్మీర్ ప్రజల అభీష్టం సిద్ధించేవరకూ పోరాడగలం"మని భుట్టో అంతకుముందు ప్రగల్భాలు పలికినట్టు పశ్చిమ రాజ్యాల విలేకరులు చెప్పారు సుహ్రావర్దీ పరిస్థితి సంబంధాల ఏర్పాటుకు ఇండియా మొండివైఖరి అడ్డంకిగా ఉన్నదని కూడా ఆయన అనిపించాడు.

ఇండియాకు పోవాలంటే అయిదు పరపరాపాట వ్యతిరేకాభిప్రాయం వెలిబుచ్చారా అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు పరిగా సమాధానమివ్వకుండా పైనిక శక్తిలో ఆసక్తిలేదు కాబట్టి పరిణామాలతో పనే పెక్కు విషయాలపై తాను చర్చలు జరిపానని ఆయన చెప్పాడు.

భారత-పాక్ చర్చలలో రష్యా నిష్పాక్షికంగా వ్యవహరించగలదని భుట్టో నిశ్చయం ప్రకటించారు

ఈ సమావేశం విఫలమైతే పరిస్థితి మరింత విషమిస్తుందని భుట్టో అన్నారు.

చైనా-రష్యా విభేదాల పట్ల నాసర్ విచారం

కైరో, నవంబర్ 26 [డిపిఐ]

రష్యా-చైనా మధ్య విభేదాలపట్ల సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ నిన్న విచారం ప్రకటించాడు

పరిష్కారవలసినవి మృగ్యం కాకముందే ఉభయ దేశాలమధ్య విభేదాలు తొలగిపోగలవని ఆయన ఆశాభావం ప్రకటించారు.

ఈతటి రష్యా సంబంధాలు కూడా దృఢతరమవుతున్నాయి కాబట్టి కైరో సంబంధాలు కూడా ఇటీవల మెరుగుపడుతున్నట్టు కనిపించిందని ఆయన చెప్పారు.

కైరో ఫ్రాన్స్ దేశాలను ఆయన ప్రశంసించారు.

భారత, పాకిస్తాన్ ప్రతినిధులతో ఉథాంట్ చర్చలు

సంయుక్తరాష్ట్రసమితి, నవంబరు 26 (పి.టి.ఐ)

సమితిలోని భారత, పాకిస్తాన్ ప్రతినిధులతో ఉథాంట్ నిన్న చర్చలు జరిపారు.

నేపాల ఉపసంహరణపై తమ ప్రతినిధిని నియమించడానికి పూర్వం భారత, పాకిస్తాన్ ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలనే భద్రతామండలి తీర్మానంలోని అంశం ప్రకారం ఈ సమావేశం జరిగినట్టు అభిజ్ఞ వర్గాల వారు అన్నారు.

తాష్కెంట్ సమావేశం పట్ల ఎస్. ఎస్. పి సదస్సు హర్షం

లక్నో, నవంబర్ 26 (పిటిఐ)

శాస్త్రి-అయూబ్ సమావేశం ఏర్పాటుపట్ల యస్.యస్.పికి చెందిన సమైక్య భారతపదమ్ము హర్షం ప్రకటించింది. కాశ్మీర్ సమస్య ఆవేది లేదని అయూబ్‌కు శ్రీ శాస్త్రి వివరించాలని పన్నా ఈపదమ్ము కోరింది.

రొడీషియాపై వచ్చేనెల 3న ఆఫ్రికా రాజ్యాల మంత్రుల సమావేశం

అడ్డిస్ అబాబా, నవంబర్ 26 (ఎఫ్ పి)

రొడీషియా సమస్యపై చర్చ జరపడానికి ఆఫ్రికా రాజ్యాల సంస్థ మండలి అత్యవసర సమావేశం వచ్చే నెల 3వ తేదీనుండి మూడు రోజులపాటు ఇక్కడ జరుగుతుందని సంస్థ కార్యక్రమ నిర్వహణకార్యాలయంవారు తెలిపారు

రొడీషియా పరిస్థితి ద్విస్థాయి ఘనాలో పైనికులకు సేలవు రద్దు చేసినట్టు నిన్న అక్రాలో ప్రకటించారు.

రొడీషియాపై ఆంక్షలు విధించడానికి కారణాలను రద్దు చేయడం వంటి చర్యలు గైకొనడానికి బ్రిటన్ ప్రభుత్వానికి కామన్‌సభ నిన్న అధికారమిచ్చింది.

కాశ్మీర్‌పై మనవైఖరికి ఇజ్రాయిల్ సమర్థన

కరాచీ, నవంబర్ 26 (యు.ఎన్.ఐ)

కాశ్మీర్ లో జనభాగ్య పేకరణ జరపరాదనే భారత వైఖరిని సమర్థించేదని తమ ప్రభుత్వం గమనించినదని కరాచీలోని ఇజ్రాయిల్ కార్యాలయం నిన్న ఇక్కడ తెలిపారు.

యూనివర్సిటీల బిల్లులకు అసెంబ్లీ ఆమోదం

ప్రభుత్వ వైఖరికి నిరసనగా ప్రతిపక్షాల వాకౌట్

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 25

వివాదాస్పదంగా పరిణమించిన మించిన యూనివర్సిటీ చట్టాల మూడు సవరణబిల్లులను శాసనమండలి ఆమోదించిన రూపంలో అసెంబ్లీ నేడు ఆమోదించినది. అయితే ప్రతిపక్షసభ్యులుయావన్మంది అంతకుముందు వాకౌట్ చేసారు.

ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన సవరణలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరికి నిరసనసూచకంగా ప్రతిపక్షాలు వాకౌట్ జరిపాయి.

వైస్ ఛాన్సలర్ నియామకం పద్ధతికి సంబంధించిన క్లాజులను సవరించడానికి గాను ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన సవరణ తీర్మానాన్ని సభవారు 80-24 వోట్లతో తోసివేసారు. వోటింగ్ అవతరం ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిపక్షాలపట్ల ప్రభుత్వం మొండివైఖరిని విడనాడాలని కోరారు.

సవరణలని ప్రభుత్వం అంగీకరించి మాచనలు లేవందున ప్రతిపక్ష సభ్యులు యీనన్నందే వాకౌట్ చేయనున్నారని శ్రీ వెంకటేశ్వర్లు ప్రకటించారు.

చర్చ లేకుండానే బిల్లులను ఆమోదించారు

(మిగతా 8వ పేజీలో)

బెంగాల్ సరిహద్దులో పాక్ సేనల దాడులు

కలకత్తా నవంబర్ 26

పాకిస్తాన్ జిలాలోని పశ్చిమ ప్రాంతాలపైన, ఇరువైపులగల పరిగణాల జిల్లాలోని బోయిరా ప్రాంతంపైన పశ్చిమపాకిస్తాన్ రైఫిల్ దళంవారు శాల్పులు సల్పకూడా కొనసాగించినట్టు సరిహద్దుదళ ప్రధానకార్యాలయం వారు గతరాత్రి ఇక్కడ తెలిపారు.

మనలాలు ఎదురుకాల్పులు జరపలేదు మరణం ఆనష్టం సంభవించలేదు.

గాంధీ, నెహ్రూలకు నేపాల్ రాజు దంపతుల శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ నవంబర్ 26 (పిటిఐ)

నేపాల్ రాజు మహేంద్ర రాణి రత్న నేడు రాజఘాట్ శాంతివనములను సందర్శించి మహాత్మాగాంధీ జవాహర్ లాల్ నెహ్రూలకు శ్రద్ధాంజలి సమర్పించారు ఈ సందర్భంలో వారు గాంధీజీ నెహ్రూ సమాధులపై పుష్పగుచ్ఛాలను వుంచారు.

శాంతివనంలో నెహ్రూకు శ్రద్ధాంజలి సమర్పించిన తర్వాత నేపాల్ రాజు మహేంద్ర రేడియో వార్తాప్రసారానికి సందేశమిస్తూ భారతీయ నెహ్రూ తమకు మనిషిగా మిగిలిపోతారని అన్నారు. రాజఘాట్‌లో బాపూజీకి శ్రద్ధాంజలి సమర్పించకలిగినందుకు సంతోషిస్తున్నానని ఆయన అన్నారు నేపాల్ రాజు మహేంద్రకు రాజఘాట్ నిర్మితమవుతున్న తీరు గంధాలను సమర్పించారు

వాటి పేర్లు యిని: జవాహర్ లాల్ నెహ్రూ రచించిన రాష్ట్రపిత 'లాస్ట్ ఫ్రీడమ్' వ్రాసిన గాంధీజీ దినే" పర్వాల మీద గాంధీజీ వ్రాసిన పుస్తకం, శ్రీ బిల్లీ గ్రేహమ్ చదివాలా రచించిన "బాపూ చరణాల వద్ద" అన్న పుస్తకం "గాంధీజీ ఆత్మకథ".

వ్యవసాయ పదకాల అమలు కార్యక్రమం లోపభూయిష్టం

ప్లానింగ్ కమిషన్‌కు చెందిన అధ్యయన బృందం నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 26 (యు ఎన్ ఐ)

వ్యవసాయ కార్యక్రమాల ప్రణాళికా రచనలోను, అమలుపరచడంలోను తీవ్రమైన అసమానత్వాలను ప్రణాళికా సంఘం దృష్టికి తీసుకువస్తూ ప్రణాళిక సంఘ కార్యక్రమమదింపు సంఘం నివేదిక సమస్యించినది

ఆహార వ్యవసాయికాళ్ళ కొర్కెపై దేశంలోని 20 జిల్లాలలో వ్యవసాయిక పథకాలపరిశీలించినమీదట యీనివేదిక రూపొందించారు.

వ్యవసాయ పథకాలలో జరుగుతున్న జాప్యం, తప్పుడు అంచనాలు, వివిధ స్థాయిలలో అధికారుల నిర్లక్ష్య వైఖరి మొదలైన అంశాలను సోదాహరణంగా వివరించారు.

వ్యవసాయ పథకాల అమలులో ఎదురయ్యే సమస్యలను గూర్చికూడా నివేదికలో వివరించారు

మూడవ ప్రణాళిక మొదటిమూడు సంవత్సరాలలోను రసాయనిక ఎరువులు వాడకం పెరగడం, ఆశించిన లక్ష్యాలను సాధించలేక పోవడంతో, ఆ తరువాత దశలలో ఎరువుల పంపిణీ, ఆర్థిక సంపత్తి సమకూర్చడానికి సిద్ధ పొందన లేకుండా పోయినదని నివేదికలో పేర్కొన్నారు.

అనేక జిల్లాలలో రసాయనిక ఎరువుల పంపిణీ కార్యక్రమాలకు రాష్ట్ర స్థాయినుండి జిల్లా బ్లాక్ స్థాయివరకు రూపొందించడం ఆగినది. ఫలితంగా బ్లాక్ స్థాయి కార్యక్రమాలకు రాష్ట్రం లేవి ఇతర వ్యవసాయ కార్యక్రమాలతో సంబంధం లేకుండా పోయినదని కూడా నివేదికలో పేర్కొన్నారు.

చాలా జిల్లాలలో పంచాయితీ సమితులు ఎంతగా కృషిచేసినప్పటికీ సహకార సంఘాలు గ్రామ పంచాయితీలు సమకు ఎతమేరకు ఎరువులు కావాలో ముందుగా తెలియజేయడం లేదు. దాని వల్ల కార్యక్రమాలు రూపొందించడంలోను, అమలుపరచడంలోను పొంతన ఉండటంలేదు.

సహకారంలో జిల్లాకలెక్టర్లు మార్కెటింగ్ సంఘాలకు ఎరువులు కేటాయించే పద్ధతివల్ల చిల్లరవర్తకులకు వివియోగదార్లకు ఎరువులు కేరేటప్పటికి ఆలస్యం జరుగుతున్నది

అస్సామ్‌లోని కామరూప్ జిల్లాకు ఉపయోగించగలిగిన మొత్తం కన్నా ఎక్కువ ఎరువులు కేటాయించడం జరిగినది.

పథకాలలో ఎరువుల పంపిణీ చేయడము రుణాలు మంజూరుచేయడంలో కూడా చిక్కులు ఎదురౌతున్నాయి సాధారణ వ్యవసాయదారులకు రుణాలతో వ్యవసాయ కార్యక్రమాల అమలులో తగు జాగ్రత్తలు గైకొనని పక్షంలో యీలోపాలు తిరిగి సంభవించేప్రమాదం ఉన్నదని నివేదికలో పేర్కొన్నారు

హవల్దార్ పోతరాజుకు పొన్నూరులో సన్మానం

పొన్నూరు, నవంబర్ 25

స్థానిక సాహితీ రచయితల సంఘము వారు హవల్దార్ పోతరాజుకు ఘనముగా సన్మానం చేశారు.

శ్రీ పోతరాజును ఆహ్వానం సంఘం తరపున శ్రీ మన్నవా నాగేంద్రయ్య పుష్పమాలాలంకృతులుగా చేశారు హోటల్ వెంకటరమణలో జరిగిన సభకు సాహితీ రచయితల అధ్యక్షులు శ్రీ రామకృష్ణ అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ డి. రంగారావుగారు సందర్భసమర్పణ చేశారు

పొన్నూరు అభ్యుదయమండలి వారు శ్రీ పోతరాజును సన్మానించి "వీరపూజ" చేశారు.

సంస్కృత కళాశాల, సంస్కృతోన్నత పాఠశాల హయ్యర్ సెకండరీ స్కూలు పి.టి.యల్ కళాశాలలు శ్రీ పోతరాజును సన్మానించాయి

డాక్టర్ శ్రీ యస్. చంద్రమౌళి నిర్వహిస్తున్న "రక్తదాతల సంఘం"ను శ్రీ పోతరాజు సందర్శించారు అక్కడ చేయుచున్న కృషికి శ్రీ పోతరాజు తన హర్షాన్ని వెలిబుచ్చారు,

"అనేకమంది హవల్దారుపోతరాజులు యింకా అనేకమంది మనదేశపు రాజులు మన దేశరక్షణకు శాంతి మన ప్రాణాలు త్యాగంచేసి మన్నిర పర్చుకోవడానికి యువకులు ముందుకు వచ్చే పైనిక సంపదను పెంపొందించాలి" అని శ్రీ పోతరాజు ఉద్బోధించారు.

శెబాష్, వర్తకులారా !

మీరు మా సిగరెట్లను నిల్వ చేసి అమ్ముతారు. వాటి ప్రచారానికి దోహదం చేస్తారు. కొనుగోలుదారు, ఉత్పత్తిదారునికి మధ్య మీరు వారధి వంటివారు.

మనదేశంలో సిగరెట్ మార్కెట్టులో విదేశ గుత్తవ్యాపారులు కోట కట్టుకొని కూచొనడం మూలంగా, స్వదేశీ సిగరెట్ పరిశ్రమతో సహకరించడంలో మీరు కొన్ని కష్టాలను ఎదుర్కొనవలసి రావచ్చు. అయితే యీ కష్టాలు మిమ్ము నిరుత్సాహపరచకపోగా మిమ్ము మరింత ఉత్సాహవంతులను చేస్తాయి. స్వదేశీ మనస్తత్వముగల వ్యాపారులుగా ఎన్ని ఆటంకాలూ, ఆకర్షణలూ వున్నా, స్వదేశీ పరిశ్రమకు అండగా నిలుస్తారు. మీ చిత్త స్థైర్యము, అభిమానము, మీ కృషి, మీ విజయాలు — యివన్నీ ఈ స్వదేశీ పరిశ్రమకు పునాదులవంటివి.

ఈ పరిశ్రమ ఫలించి, ఉజ్వల భావి దిశగా పురోగమించడానికి మీ సహకారమే బాటవేస్తుంది.

స్వదేశీ సిగరెట్లనే అమ్మండి !
విదేశ మారకం
పొదుపు చేయండి !



గోల్డెన్ టుబాకో కంపెనీ ప్రయివేట్ లి. బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT-42 TEL. Greens' Advtg.

పంచాంగం

శనివారం, నవంబర్ 27

శ్రీ క్రోధి సంవత్సర దక్షిణాయణ శరదృతౌ కార్తీక మాసే కృష్ణ పక్షే తిథి: పంచమీ మధ్యాహ్నం గం 12-01 నిం వరకు తదుపరి షష్ఠీ పూర్వాషాఢ ఉదయం గం 6 30 నిం వరకు తదుపరి ఉత్తరాషాఢ వర్జ్యం మధ్యాహ్నం గం 3-16 నిం నుండి గం 5-01 నిం వరకు

ఉదయము పశ్చిమ నైరుతి శుభము కూడా శుభముకాదు కొత్త వ్యాపారములు ప్రారంభము క్రొత్తదారంగ సంబంధ విషయములో గృహ వివాహాదులు మార్పులు స్థానాపరు ఉద్యోగములు వయోజనులు ఉద్యోగ గమనత్వములు శుభఫలితముల నిచ్చును

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధ విషయములూ, సాంఘిక కళారంగ సంబంధ విషయములూ ప్రయాణములూ. ఉద్యోగ ప్రయత్నములకూ బంధుమిత్రులనుండి సహాయాపేక్షకూ శుభము

వ్యాపార రంగము— వేండి. ప్రతి జనవరి మాసాలు మాసాలు బట్టలు పేర్లు ధర పెచ్చుమ బంగారము ధర యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

శనివారం 27, నవంబర్ 65

బలవత్తర రాజ్యాల పరోక్ష ప్రాబల్యం

జాతీయ రంగంలో సోషలిజమ్ అనే నినాదాన్ని ఎంతగా జపించినా, ధనికవర్గాల అనుగ్రహంపై ఆధారపడడం ప్రభుత్వానికి తప్పనట్లే, అంతర్జాతీయ రంగంలో అగ్రరాజ్యాల సహకార సహాయాలపై ఆధారపడడం యిప్పుడున్న పరిస్థితులలో తప్పనిసరి అవుతున్నది. కాశ్మీర్ తగాయిదా నుండి గోధుమల దిగుమతి వరకూ అగ్రరాజ్యాల చేయూత లేనిదే మనకు కాలక్షేపం జరగడంలేదు.

మొన్నటి పాక్ యుద్ధంలో బ్రిటన్ అమెరికాలు మనకు తీరని అపకారం చేశాయని ఆగ్రహం తెచ్చుకున్నాము. ఆకలితో పస్తులుండటాముగాని అమెరికా పి.ఎల్.480 గోధుమలు అక్కర లేదని ఆత్మాభిమానాన్ని ప్రకటించాము. బ్రిటిష్ ద్రోహానికి ప్రతీకారంగా కామన్వెల్తు నుండి వైదొలగాలని ఇచ్చుమించు అన్ని రాజకీయ పార్టీలూ (స్వతంత్రపార్టీ మినహా) పట్టుబట్టాయి.

ఆపద సమయంలో మనకు నిజంగా అండగా నిలబడి భద్రతా మండలిలో మనల్ని సమర్థించిన సోవియట్ రష్యా ప్రభుత్వం పట్ల కృతజ్ఞత చూపాము. రక్షణ పాటవానికి కావలసిన విమానాలూ జలాంతర్గాములూ మొదలైన వాటిని పరపరా చేయడానికి రష్యా ముందుకు వస్తున్నందుకు మరిమరీ కృతజ్ఞత తెలుపుతున్నాము.

వీటన్నింటివల్లా ఏమిటి విశదమవుతున్నది? ఆహారం. ఆయుధాలు, ధనం, భారీ యంత్రాలు—అన్నింటిలోనూ మనకు పరాధీనత తప్పడంలేదు. స్వశక్తిపై ఆధారపడే దశకు యింకా రాలేదు. అగ్రరాజ్యాల సహాయం కావాలి. నిరాకరిస్తున్న దేశాలపై కోపం; తృణమో పణమో సహాయం చేస్తున్న దేశాలపట్ల కృతజ్ఞతా పూర్వకమైన ఆరాధన

అదీ మన మనస్తత్వం. నేటి మన కష్టాలకన్నింటికీ మూలకారణం యితరుల సహాయం లేకుండా జీవించలేకపోవడం ఈ దుస్థితినుండి బైటపడితేతప్ప మన స్వాతంత్ర్యానికి నిండుతనం ఎలా వస్తుంది? ఇండియా వంటి దేశాలకు రాజకీయస్వాతంత్ర్యమైతే వచ్చింది గాని, అగ్రరాజ్యాల పెత్తనాన్ని ధిక్కరించే శక్తి యింకా రాలేదు. జాతీయ రంగంలో ధనిక వర్గాలది పైచెయ్యి. సోషలిజమనేది పేదవర్గాలను ఊరడించడానికి ఉపయోగించే నినాదం. అదేవిధంగా మనది తటస్థ విధానమని అగ్రరాజ్యాలను ఉండుండి హెచ్చరిస్తూండడం కాస్త ఆత్మవిశ్వాసాన్ని తెచ్చుకోవడం కోసం. చిన్న గ్రామంనుండి మొత్తం ప్రపంచంవరకూ సర్వత్రా పాపకారదే పెత్తనం. ఈ పాపుకార్ల మధ్య వే స్వార్థులున్నాయికనక తమ స్వప్రయోజనాలకోసం సమయానుకూలంగా ఇండియాను దగ్గరకుతీస్తూంటారు. దూరంగా ఉంచుతూంటారు. నీతులూ. సిద్ధాంతాలు అనేవి పట్టి బూటకం.

ప్రస్తుతం మన పరిస్థితిని చూస్తాము. కామన్వెల్తు నుండి వైదొలగాలని ఎంత రెచ్చగొట్టినా హుంకరిస్తున్నా, అది సాధ్యంకాదని శ్రీ స్వరణ్‌సింగ్ స్పష్టం చేశారు. బ్రిటన్‌తో మనకు ఆర్థికంగా ఎన్నో లావాదేవీలున్నాయి వాటిని తెంచుకునేదుకూ కామన్వెల్తునుండి బైటపడడం కష్టం. అంత సాహసం మన పాలకవర్గానికి లేదు. పర్యవసానం ఏమైనాసరే సాహసంగా ఎదురుతిరిగి అగ్రరాజ్యాలను భయపెట్టే శక్తి, రాజ్యతంత్ర నైపుణ్యం ఏ ప్రెసిడెంట్ వావర్‌కో తప్ప అందరికీ అలవడవు. పాకిస్తాన్ తేయాకు తోటల బ్రిటిష్ యజమానులు బాహాటంగా పాక్ పక్షాన్నట్లుగా వ్యవహరిస్తూంటే. మన ప్రభుత్వ కర్తవ్యమేమిటి? వారిని అరెస్టుచేసి దేశంలో పెట్టి తేయాకు తోటలను జప్తు చేయవచ్చా? మన ప్రభుత్వానికి మొహమాటం. కార్యశూరత లేనప్పుడు, శుష్కోపన్యాసాలు దేనికి?

అమెరికా విషయంలో కూడా అంతే జరుగుతున్నది ఒకవంక బ్రహ్మాండంగా దూషిస్తూనే. యిందోకవంక పి.ఎల్. 480 గోధుమల దిగుమతి కోసం కృషి చేస్తున్నాము శ్రీ ఎస్.కె.పాటిల్ గారు అమెరికా బేరాన్ని కొనియాడుతున్నారు. ప్రధాని శాస్త్రి అమెరికా సందర్శనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆర్థిక, ఆహార సహాయాలకూ ప్రధాని పర్యటనకూ ఏమీ సంబంధంలేదని ముందేఅంటున్నారు. కేవలం సమ్యక్ సంబంధాలేదని అంటేగాక ఈ విధంగా పాకిస్తాన్‌ను కూడా తన ప్రాబల్యపు పరిధిలోకి చేర్చుకోవాలని రష్యా ప్రయత్నం. ఆ విధంగా కాశ్మీర్ సమస్య మరికొంతకాలం నలుగుతుందిగనక ప్రెసిడెంట్ అయూబ్ అంగీకరించాడు.

సమావేశ పర్యవసానం ఎలా ఉన్నప్పటికీ, తంతుగా పాల్గొనడానికి మనం అంగీకరించాలి.

ఈ విధంగా, ప్రతి అగ్రరాజ్యంతోనూ రోదోవిధంగా మనకు మొహమాటాలున్నాయి. ఎవరినీ గట్టిగా కాదనలేము. నేటి పరిణామ దశలో అందరి సహాయమూ మనకు కావాలి. మన అభిలాషలు ఎలా ఉన్నప్పటికీ యథార్థంగా ఉన్న చిక్కులను అధిగమించలేము ఇండియాకూడా ఆర్థికంగా, మిలిటరీ పరంగా బలవత్తర రాజ్యం అయేవరకూ యీ చిక్కులు తప్పవు. ఈ ప్రాథమిక సత్యాన్ని గ్రహించి ఇకనైనా అందుకోసం కృషి చెయ్యాలి.

అంతర్ కళాశాలల వక్తృత్వ పోటీలు

గుంటూరు విద్యార్థులకు ప్రథమ స్థానం

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు నవంబర్ 26

లండన్ జాతీయ కళాశాలలో హిందూ సాంస్కృతికోద్యమం పేరిట నిర్వహించిన అంతర్కళాశాల వక్తృత్వ పోటీలో ఆంధ్ర కళాశాలకు ప్రథమ బహుమతి లభించింది. ఈ పోటీలలో పాల్గొనగా అందులో గుంటూరు హిందూ కళాశాలకు తెలుగు విద్యార్థి కె. రామారావు (ఎయిర్ ఫోర్స్ ముదివాడి) ద్వితీయ బహుమతి లభించింది. ఆంధ్ర ప్రదేశ్ వారోత్సవాలు గుర్తించిన వ్యాసరచన పోటీలో పాల్గొని విజయులైనవారు పియుసి విద్యార్థి కె. రామారావు ప్రథమ బహుమతి పొందారు. అంతేగాక ఫిబ్రవరి 1న యూనిసెఫ్ ఆధ్వర్యంలో జరిగిన వ్యాసరచన పోటీలో హిందూ కళాశాల విద్యార్థి కె. రామారావు ప్రథమ బహుమతి పొందారు. అంతేగాక ఫిబ్రవరి 1న యూనిసెఫ్ ఆధ్వర్యంలో జరిగిన వ్యాసరచన పోటీలో హిందూ కళాశాల విద్యార్థి కె. రామారావు ప్రథమ బహుమతి పొందారు. ఇటీవల ఆంధ్ర కళాశాలలో జరిగిన అఖిల ఆంధ్ర కళాశాలల వక్తృత్వ పోటీలో కూడా ప్రథమ బహుమతి లభించింది.

కాగా ఈ విద్యార్థులందరి గౌరవార్థం హిందూ కళాశాలలో జరిగిన అభినందన సభలో కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి. ఎస్. అరి చంద్రన్ వారిగూర్చి ప్రశంసా వాక్యాలు పలికారు. ఇతర లెక్చరర్లు గూడ ఉపన్యసించారు.

కుగ్గర్ ఆస్పత్రి అభివృద్ధికి కృషి

(ఆంధ్రభూమి విలేకరి)

గత సంవత్సరాలనుండి గుంటూరు నగరానికి గడ్డలూరు తిలా మారిపోయి పేరుపెట్టిన కుగ్గర్ ఆస్పత్రి ఇకను ప్రజలకుపయోగపడే లాగ తీర్చుటానికి కల అవసరాలను పరిశీలించి నిమిత్తం రాష్ట్ర పర్యటనలో నున్న ఎఐఎల్‌సి కమిటీ సభ్యులు ఈ ఆస్పత్రికి వచ్చి పరిస్థితులను తెలుసుకొన్నారు. ఆస్పత్రికి సంబంధించిన ఉన్న తోద్యోగులు పురప్రముఖులు కొందరు కమిటీ సభ్యులకు కొన్ని సలహాలు సూచనలు చేశారు.

ఆస్పత్రి అభివృద్ధి దృష్ట్యా ఇప్పటి ప్రస్తుతం పిల్లల స్పెషలిస్టు డాక్టరుచర్చు ఒక నెన్నలాజికల్ నిపుణుడు డాక్టరు స్పెల్లరు డాక్టర్ పుచ్చుకొన్నారు.

గురజాలసమితి గ్రామాల పరిస్థితి

గురజాలసమితి అధ్యక్షుడు డా॥ కె. రామదాసు సమితి ప్రాంతంలోని వివిధ ప్రాంతాలనున్న కాటక పరిస్థితులను చూసి ఇచ్చట కరువు నివారణ పథకాలను తక్షణం అమలుజరపాలని కోరుతూ, రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు.

ఇచ్చట తిండిగింజలు మాత్రమేగాక పశువులకు గడ్డిగూడ దొరకటం చాలా దుర్లభమయిందనీ పరిస్థితులు విషమించటం కారణాన కూలిపాలిజనం నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు తరలిపోతున్నారనీ కనుక ఈ పరిస్థితులలో ప్రభుత్వం వెంటనే తిండిగింజలు ఇప్పించాలనీ కోరుతూ కూలీలను వెనక్కొచ్చేలా చేయాలనీ శ్రీ రామదాసు కోరారు.

ఫిజోవచ్చే ప్రశక్తిలేదని జయప్రకాశ్ ప్రకటన

కలకత్తా నవంబరు 26 (యు.ఎన్ ఐ)

ఇండియాకు ఫిజో రావడం వల్ల అణ్వాయుధ్యమ నాయకులకు ఇటువంటి పోవడంవల్ల అయన ఇక్కడకువచ్చి ప్రశక్తి లేదని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నన్ని చెప్పారు.

వచ్చేనెలలో ఏదో ఒక సమయంలో ప్రధానితో సమావేశం కావడానికి వీలుగా అణ్వాయుధ్యమ నాయకులు అంగీకరించారని అయన చెప్పారు

ఈ సమావేశం తేదీని నిర్ణయించడానికి వచ్చే వారం రెండవ తేదీన అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా కొహిమా వెళ్తారు.

రాజకీయ పర్యావలోకనం

పి. యల్. 480 దిగుమతుల సమస్య

ఈ మధ్య పి.యల్. 480 పథకం క్రింద ఆహార ధాన్యాల దిగుమతి ఎలా సిద్ధికొనాలా లేదా అనే విషయం దేశంలో వాదోపవాదాలు బయలుదేరినాయి బాహాటాన జరిపిన దుర్రాక్షణ పలితంగానూ పరిశీలన సహాయ సంస్థలు అభ్యర్థనగా తెలిసిన నేడు దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఆహార విషయంలో స్వయం పోషకత్వం సాధించాలనే నినాదం బయలుదేరింది తత్ఫలితంగా కాంగ్రెసు పార్టీలోను బయటా అభిప్రాయ భేదాలు పొడచూపినాయి లోక్‌సభలో ప్రధానమంత్రి హోదాలో నెహ్రూ ముఖర్జీ ప్రవేశపెట్టిన తీర్మానం నెగ్గకపోయినా దాని సారాంశం గమనించాల్సిన అవసరం ఉన్నది పి.యల్. 480 పథకం క్రింద మనం దిగుమతి చేసికొనే ఆహార ధాన్యాలు మన శత్రువులకు మన ఆర్థిక విధానానికి పోటీకరం అంటూ మాటాడటం జరిగింది. నేడు మనదేశం ఆహారం విషయంలో అత్యంత క్లిష్ట పరిస్థితిలో ఉన్న తరుణంలో. ముఖర్జీ గారు తీర్మానాన్ని ఎందుకు తెచ్చారు? కొన్ని రాష్ట్రాలలో శాంతిభద్రతలు పరిస్థితులు ఏర్పడినవి. మరి కొన్ని రాష్ట్రాలలో వర్షాభావం వలన పంటలు దెబ్బతిన్నాయి 1964-65 సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 87 మిలియన్ టన్నులు ఉన్నవి మూడవ ప్రణాళిక ముగింపుకాటికి 80 మిలియన్ టన్నుల ఉత్పత్తిని ఉండదని అంటున్నారు. అంటే మనం ప్రణాళికలో నిర్ణయించుకొన్న టార్గెటుకన్నా 10 మిలియన్ టన్నులు కొరవ పడుతుందని స్పష్టంగా తెలియుచున్నది ఇటి పరిస్థితులలో పి.యల్. 480 దిగుమతులు నిలిపివేస్తే కమ్యూనిస్టులకు తప్ప యితరులకు లాభదాయకంకాదు అదియు గాక పి.యల్ 480 దిగుమతులకు దీర్ఘకాలిక ఒడంబడికకు అమెరికా అంగీకరించకపోయినా కమ్యూనిస్టులకు సంతోషమే గానే ఉన్నది

ఆహారోత్పత్తికి ఆటంకాలు

పై విషయాలన్నిటి పి.యల్ 480 దిగుమతులు కొనసాగించాలా వద్దనా అనేది కూడదు ఈ దిగుమతులు ఎలాగాలం కొనసాగి చివరకు స్వయం ఆహార ధాన్యాల సమయంలో స్వయంసమృద్ధిని సాధించటం సాధ్యంకాదు. ఈ వంగడి ప్రభుత్వాధినేతలకు బాగా తెలుసు ఈ దిగుమతులవలన మన రూపాయలన్నీ మన దేశంలోనున్న అమెరికన్ దౌత్యకార్యాలయం సాధించింది పుచ్చుకుంటుంది. ఇటీవల అమెరికా కాంగ్రెసు తీసికొన్న నిర్ణయం ప్రకారం పి.యల్. 480 క్రింద లభించే ఇండియన్ రూపాయలలో కొంతభాగం భారత దేశాన్ని చూచుటకు వచ్చే అమెరికన్ యాత్రికులకు ఖర్చుపెట్టవచ్చు దాని పలితంగా మనకు లభించే విదేశ మారకద్రవ్యం కొంతపోయింది

ఇన్ని అవస్థలున్నా, కొంత కాలంవరకు పి.యల్. 480 దిగుమతులు తప్పవని మన కేంద్ర ఆహార మంత్రిగారు చెబుతున్నారు ఈ సమయంలో విటిని తిరస్కరించటం రాజకీయంగా సమాదరకరమనికూడా అనిపిస్తుంది అయితే ఈ దిగుమతులకు ఎట్టి రాజకీయ ఒత్తిడిలు ఉండరాదనిపించటం పరంగా చెబుతున్నారు అమెరికాకూడా అటి ఒత్తిడిలు ఉండవని చెబుతున్నారు ప్రజలకు తిండిగింజలు సప్లయి తెచ్చే బాధ్యత ప్రభుత్వానిది కష్టమో నష్టమో ప్రభుత్వం సప్లయి చేయక తప్పదు పి.యల్. 480 ఆధారంగా తీసుకొని రాజకీయ ఒత్తిడిలు తేకుండా రామని అమెరికా స్పష్టంగా చెబుతున్నది. అటి పరిస్థితులలో పి.యల్. 480 దిగుమతులు మనం ప్రస్తుత పరిస్థితులలో ఆమోదించినందువలన వ్యసనాదం లేదు.

దీర్ఘకాలిక ప్రణాళిక

నేడు ప్రపంచంలో అన్ని దేశాలు ఆహార విషయంలో స్వయం సమృద్ధిగా లేవు కొన్ని దేశాలు యితర దేశాల నుంచి దిగుమతులు చేసికుంటున్నాయి. కొన్ని దేశాలు మాత్రమే నిండుగా ఉన్నాయి. తుదకు పోషలిస్టు దేశాలు కూడా. విప్లవాత్మకమైన మార్పులు చేశామని చెప్పుకుంటూ ఆహారధాన్యాలను దిగుమతి చేసుకుంటున్నాయి గమనార్హం. 480 దిగుమతులు శాశ్వతమైన పథకం క్రింద జరగటం లేదు దీర్ఘకాలిక ప్రణాళిక దృష్ట్యా ఆలోచించినట్లయితే పి.యల్. 480 దిగుమతులు నిలుపుదల చేయకతప్పదు ఇది ఎంత త్వరలో జరగితే అంతమంచిది. అయితే ఆహారోత్పత్తిని పెంచుటకు ప్రభుత్వం యింతవరకు తీసికొన్న చర్యలేమిటి? ఇన్పుటివరకు ప్రభుత్వం ఈ విషయంలో తప్పటడుగు పెడిందనే చెప్పాలి. మూడు పంచవర్ష ప్రణాళికలు గడిచినా ఆహారరంగంలో మనం స్వయం సమృద్ధిని సాధించలేదంటే చాలా లోపమనియే ఇప్పటివరిస్థితుల దృష్ట్యా మూడవ ప్రణాళిక ముగింపు నాటికి 81 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తిని సాధించలేమని తెలియుచున్నది.

సంవత్సరానికి అరుగురు మనుష్యులకు ఒక టన్ను ఆహారం అవసరమని అంచనా వేసిన ప్రకారం మనదేశానికి 45 కోట్ల జనాభాకు కనీసం 80 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు కావాలి ఉత్పత్తి అయిన ఆహారంలో 10 శాతం దుబారా జరుగుతుంది. ఆ లోటును భర్తీచేయటకు 8 మిలియన్ టన్నుల దిగుమతి చేసికొనాలి. 1964-65 సంవత్సరంలో 87 మిలియన్ టన్నులు ఉత్పత్తి జరిగితే, 6 మిలియన్ టన్నుల దిగుమతి చేసుకొన్నాము. అప్పటికే దేశంలో అక్కడక్కడ లోటు ప్రాంతాలు ఉన్నాయి. పైగా ధరలుకూడా పెరిగినాయి. మొత్తం 98 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి ఉన్నప్పుడే పరిస్థితులు అస్తవ్యస్తంగా వుంటే యిక రాబోవు సంవత్సరానికి పరిస్థితులు ఎంత గడ్డుగా వుంటాయో ఊహించండి

నాల్గవ ప్రణాళిక ఉత్పత్తి

కొన్ని మాసాల క్రితం నాల్గవ ప్రణాళిక ముగింపు నాటికి 120 మిలియన్ టన్నుల ఆరోరకాన్నాల ఉత్పత్తి జరుగుతుందని చెబుతూ వచ్చారు. మూడవ ప్రణాళిక ముగింపునాటికి 91 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగినట్లయితే. పైతంచనా వాస్తవహేతుకంగా వుంటుందని అనుకోవచ్చు ప్రస్తుతం 80 మిలియన్ టన్నుల కన్నా మించని ఉత్పత్తిలో, 1970, 71 నాటికి 120 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించే అది ఒక వింతగానే చెప్పుకోవాలి. రైతాంగానికి అన్నివిధాలుగా ప్రోత్సహించి ఆహారధాన్యాల ఉత్పత్తి ఒక్కసారిగా పెంచటం సాధ్యంకాదు గదా రెమసంగు ప్రణాళికపెట్టుటకు ప్రభుత్వం నిర్ణయించింది కొన్ని రాష్ట్రాలు ప్రభుత్వాలు యిందుకు సముఖంగా లేవు తరుగు పాంతాలలో ధాన్యం సప్లయి చేయుటకు ఉత్పత్తి దారులు సంచి వ్యాపారులు సంచి నిల్వవున్న వరకు తీసుకొని పంపిణీ చేయాలని కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది. దీన్ని ఆచరణలో పెటవలసిన కార్యక్రమ ప్రభుత్వానిది 12 లక్షలుగా నిర్ణయించిన రేవను తగ్గించాలనికొంతమంది మాటిమ్మన్నారు వారానికి ఒక పూట ఉపవాసముండండి అన్న మన ప్రధానిమాటలను ఆచరణలో అంతా పెటుకున్నట్లుగా అగుపించడంలేదు. ఇట్టి దుర్భర పరిస్థితులలో ప్రభుత్వం ధైర్యంగా ఉత్పత్తిని పెంచే తీవ్రతర కార్యక్రమాన్ని గైకొని పి.యల్. 480 దిగుమతులను తగ్గించాలి ఆహార విషయంలో స్వయం పోషకత్వాన్ని సాధించాలంటే పి.ఎల్ 480 దిగుమతులను నిలుపుటకు ఒక తేదీని నిర్ణయించి సైకతివంతమైన కేంద్రీకరించి పనిచేయుటకు అవకాశముంటుంది అవసరమైనప్పుడు ఆహార ధాన్యాలను దిగుమతిచేసుకొనక తప్పదు. దీన్నినివారించుటకు దృఢమైన నిర్ణయాలు తీసుకొని పటిష్టమైన ఒక విధానాన్ని అవలంబించాలి.

ఎన్. ఎన్. రావు

నేపాల్ అభివృద్ధికి ఇండియా తోడ్పాటు

రాజు మహేంద్ర గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో రాష్ట్రపతి ప్రకటన

న్యూఢిల్లీ నవంబరు 26 పి.టి.ఐ

నేపాల్ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడానికై కృషి చేస్తున్న నేపాల్‌కు భారత దేశం ఇతోధికంగా తోడ్పడగలదని రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ గతరాత్రి ఇక్కడ జరిగిన విందు సమావేశంలో తెలియచేశారు.

రాష్ట్రపతి గతరాత్రి నేపాల్ రాజదంపతుల గౌరవార్థం విందుచేశారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ భారత నేపాల్ దేశాల మధ్య ఆర్థిక సహకారం ఇనుమడించడానికి ఈ ఆర్థికసహాయం ఒక చిహ్నంగా పొడచూపగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ప్రశ్యమ్నను మైత్రిని కాపాడేటి మీరు మాపొరుగున వున్నారని ఆనందిస్తున్నారు.

ధాగోభిక పర్యాటకులు మన రెండు దేశాల మైత్రి అభివృద్ధి చెందడానికి దోహదం చేయగలవన్నారు.

రాష్ట్రపతి తమకు చేసిన సత్కారానికి నేపాల్ రాజు జవాబు చెబుతూ ఉభయ దేశాల మధ్య మైత్రి సంబంధాలు ఇతోధికంగా అభివృద్ధి చెందడానికి నిరంతర కృషి జరిగాలన్నారు.

శాంతిని కాంక్షించే భారతీయ సంప్రదాయాలను గౌరవిస్తామని నేపాల్ రాజు అన్నారు. ఈ సత్సంప్రదాయాలు ఎట్టి విషమఘడియలలోను విచ్ఛిన్నం కాకూడదన్నారాయన

ఖమ్మంజిల్లా మేధావుల సమాఖ్య ఏర్పాటు

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, నవంబర్ 26

ఖమ్మంలో మేధావుల సమాఖ్యను జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కట్టా నరసయ్య ఏర్పాటు చేసారు. జిల్లా కాంగ్రెసు ఆఫీసు ఆవరణలో జరిగిన సమాఖ్యనిదర్శనకు శ్రీ నరసయ్య అధ్యక్షత వహించారు

ఖమ్మం పట్టణంలోని సుమారు 25 మంది అడ్వొకేటులు రాజకీయ నాయకులు రాజ్యసభ మెంబరు శ్రీ కోట పున్నయ్య హాజరయినారు.

మేధావుల సమాఖ్య యొక్క ముఖ్యోద్దేశాలను శ్రీ నరసయ్య వివరించారు ఈలాంటి సమాఖ్యల ద్వారా జిల్లాలోని ముఖ్యమయిన విషయాలను రాష్ట్రంలోని ముఖ్యమయిన సమస్యలను గూర్చి చర్చించి ప్రభుత్వానికి తమ ఉద్దేశాలను అందజేసేటు జరుపవలసిన విధానాన్ని కూడా ప్రభుత్వానికి హెచ్చరిక చేయవచ్చని కూడా అన్నారు.

ప్రస్తుతం ఖమ్మంజిల్లాలోయున్న కరువుపాటక పరిస్థితులను గూర్చి పదస్సులో తర్చించారు.

తూర్పుపాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య హక్కుల కోసం ఉద్యమం

న్యూఢిల్లీ, నవంబరు 26

పాక్ నిరంకుశ పాలకులు ప్రజలలో యుద్ధోన్మాదం రెకెత్తించి ఉద్రిక్తత పెంచి అవిధంగావారి దృష్టిని వ్యాయబద్ధమైన కొర్కెలమంచి మళ్లించడానికి ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా తూర్పు పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరగాలని, రాజకీయ ఖైదీలను, డిటెన్యూలను వెంటనే విడుదల చెయ్యాలనిరాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్పందనమైన ఉద్యమం కొనసాగుతోందని అక్కడ పత్రికలలో వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఇటీవల రాయ్‌పురా జిల్లాలోని ఉజ్జాన్ గ్రామంలో జరిగిన ఒక పెద్ద బహిరంగసభకు వదివేల మందికిపైగా రైతులు హాజరయ్యారు. ఈ సమావేశంలో తూర్పుపాకిస్తాన్ జాతీయ అవామీ పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ అబ్దుల్ హమీద్ వంటి ప్రముఖులు ప్రసంగించారు. విచారణ లేకుండా జైళ్ళలో మగ్గిపోతున్న రాజకీయ ఖైదీలనందర్నీ వెంటనే విడుదలచెయ్యాలని రైతువాయకులతోపాటు కార్యకర్తలూ నాయకులూ అందరిపై నా అరెస్టు వారంటు ఉపసంహరించడానికి పాక్ ప్రభుత్వం ప్రయత్నాలు చేయాలనీ సమస్యలపై ఒప్పందాలను రద్దుచేసుకొని స్వతంత్రమైన విదేశీ విధానం అవలంబించాలనీ ఈ సమావేశంలో తీర్మానాలు చేశారు.

బసాల్ జిల్లా జాతీయ అవామీ పార్టీ కార్యనిర్వాహక సంఘ సమావేశంలో పాల్గొంటున్న ప్రముఖ జాతీయ అవామీ పార్టీ నాయకుడు శ్రీ ముజిబ్ ఇక్కడ జైళ్ళలోఉన్న రాజకీయ నాయకులందరినీ వెంటనే విడుదలచెయ్యాలంటూ గట్టిగా కోరారని పంగ్లాదేశ్ అనే బెంగాలీ దినపత్రిక ప్రచురించిన వార్తనుబట్టి తెలుస్తున్నది.

జనవాణి

విద్యానగం కాలనీలో నీటి ఎద్దడి

అయ్యా!

నెల రోజులనుండి విద్యానగర్ కాలనీలోకి నీరు సరఫరా అవటంలేదు ప్రతిదినం కాలనీవాసులు నానాయాతనలు పడుతున్నారు ఇంకనీ ఇబ్బంది ఏమంటే కొన్ని సార్లు మురుగు నీరు వదలడం తున్నారు మొన్నటి దీపావళి రోజుకూడా నీటి సరఫరా నిలిచిపోయింది తరచు నీటి సరఫరా నిలిచిపోవడంవల్ల ప్రజలకి మిక్కిలి అసౌకర్యంగా వుంటోంది ప్రజల ఇబ్బందులు తొలగించడానికి అధికారులు కృషిచేయవలసినదిగా కోరుతున్నాను.

హైదరాబాద్ కె. సుందరరావు

* * *

స్టోర్స్ సౌకర్యాల విస్తరణకై అభ్యర్థన

అయ్యా!

సాధారణంగా సిబ్బందికూడ గవర్నమెంటు స్టోర్స్‌లలో నిత్యావసర వస్తువులు అభ్యర్థించు విలు కొన్నా ఆధ్రప్రదేశ్ ప్రజలకు, వారు ఇటీవల ఒక ఉత్తర్వులు చేయివున్నారు. కాని స్థానిక సంస్థలలో మార్కెట్ కమిటీల సిబ్బంది (ఆంధ్రప్రాంతం కాదు) అయి మార్కెటు కమిటీ ఉద్యోగులకూడా పై సౌకర్యము కలుగజేస్తూ వచ్చారు ఉత్పత్తిని పెంచవలసినదిగా ప్రజలు తమవారిని మిక్కిలి కోరుతున్నాము కడప పి దశరథరామిరెడ్డి

* * *

అత్తాపురం రైతుల ఆగడాట్లు

అయ్యా!

హైదరాబాద్ జిల్లాలోని అత్తాపురం గ్రామంలో వర్షాభావంవల్ల పరిస్థితి పూర్తిగా ఎండిపోయాయి. ఇతరపంటలు కూడా దెబ్బతిన్నాయి వేసవి పంటలకు అవకాశాలేకలుకుండాపోయింది ఈ సంవత్సరం ప్రతికడమెలాగా అని రైతులు ఆలోచనా భారంతో కృంగిపోతున్నారు. 'మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు' లేని ధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం నోటీసు ఇచ్చింది. ఈ నోటీసులో కోరినట్టు ధాన్యం ఇవ్వకపోతే రక్షణనిబంధనల క్రింద చర్యలు తీసుకుంటామని కూడా ప్రభుత్వం హెచ్చరించింది.

ప్రభుత్వంవారు పరిస్థితుల నర్థం చేసుకొని, ఈ నోటీసును ఉపసంహరించుకోవాలనీ భూమిశిస్తు రెమిషన్ కూడా ఇప్పించాలనీ కోరుతున్నాము.

అత్తాపురం పి పరమానందరెడ్డి

కె చంద్రారెడ్డి

* * *

సిరిసిల్ల తాలూకాలో పరిచేనులపై నష్టం

అయ్యా

సిరిసిల్ల తాలూకాలో యీ సంవత్సరపు పంటలో కనీసం ఎకరాలు పరిచేనులు ఎండిపోయి రైతులకు తీవ్రనష్టం కలిగింది. ఇప్పటికే పశువులకు మేతలేక అవి చనిపోతున్నాయి. ఇక్కడ ఇప్పుడు

దేశరక్షణ కృషిలో ప్రదానికి సహకారం

కౌన్సిల్‌లో తీర్మానం ఆమోదం

హైదరాబాద్ నవంబర్ 26 (పిటిఐ)

అత్యవసర పరిస్థితి కాలంలో అఖిలపక్ష ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యాలని అణ్వస్త్రాలను నిర్మించాలని 14-26 నెల పత్రాల మధ్యవర్తిత్వ కమిటీ వారందరికిని నిర్బంధంగా సైనిక శిక్షణ ఇవ్వాలని నేడు శాసన మండలిలో పభ్యులు సూచనలు చేశారు.

పాకిస్తాన్ దురాక్రమణను ఖండించి ఒక తీర్మానంపై నేడు కౌన్సిల్‌లో ఐదు గంటలపేపు చర్చ జరిగింది.

సైన్యంలోని చిత్తశుద్ధిగల పౌరులతో పోరాటానికి పభ్యులు తోడ్పడాలన్నారు.

దురాక్రమణ చారులను తరిమివేసి దేశ ప్రాంతాలను సమగ్రత శాంతి టంలో ప్రధానికి రాష్ట్రపతి ప్రజలు ప్రభుత్వం పూర్తిగా సహకరించగలరని శాస్త్రి వంలో ఉద్ఘాటించారు.

దేశరక్షణ అన్నది ప్రజలందరకు సంబంధించిన విషయమని డాక్టర్ ఎస్. గోవిందరాజులు నాయుడు అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో అఖిలపక్ష ప్రభుత్వం ఏర్పడటం అవసరమని ఆయన మాటిం చారు.

మన దేశం అణ్వస్త్రాలను తయారు చేయడం అవసరమని శ్రీ విపి రామకృష్ణారావు మాటిం చారు.

నిర్బంధ సైనిక శిక్షణ అవసరాన్ని గురించి శ్రీ ఎ పీతాంబరరెడ్డి మాట్లాడారు నిమిషాలు, సిగరెట్లపై ఇంకా ఎక్కువ పన్నులు విధించాలని ఆయన మాటిం చారు.

శత్రువులకు సహాయంచేసిన బ్రిటన్, అమెరికాల ధోరణిని ఖండించాలని శ్రీ ఐ పదాశివన్ మాటిం చారు.

పాయుధ దళాల సిబ్బంది కుటుంబాలకు సహాయం చేయడంలో ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించాలని శ్రీ పి శ్రీరామమూర్తి కోరారు.

రక్షా పాలుభూతిని గురించి తీర్మానంలో పేర్కొనడం అవసరమని శ్రీ వై పి రంగారెడ్డి అన్నారు

గుంటూరులోని జిన్నాటవరు పేరును అబుల్‌హామీద్ టవర అని మార్చాలని శ్రీ రంగారెడ్డి సూచించారు

గోల్కొండ కోటలో ఇతోధికంగా పెట్టుబడులు పెట్టేట్టు ప్రజలను ప్రోత్సహించాలని శ్రీ ఎర్రం సత్య నారాయణ కోరారు

బ్రిటన్ అమెరికాలతో లాలూచీ పడి పాకిస్తాన్ దురాక్రమణ పాల్పడిందని శ్రీ మక్దూం మొహియుద్దీన్ పన్నారు.

శ్రీ యతులు సుబ్రహ్మణ్యం, ఉబాయాపఫ్, సైఫున్నిసా బేగం ప్రభృతులుకూడా మాట్లాడారు.

దేశరక్షణలో ప్రాణాలు త్యాగం చేసిన యోధుల సంస్మృతికి గౌరవ సభ్యులు రెండు నిమిషాలు లేచిమౌనం పాటించారు.



రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ గత బుధవారంనాడు జనరల్ జె ఎన్. చౌదరికి 'పద్మ విభూషణ్' బిరుదును ప్రదానం చేసినప్పటి దృశ్యం.

అణ్వస్త్ర పరీక్షల నిషేధానికై ప్రపంచ రాజ్యాలకు విజ్ఞప్తి

సమితికి భారత ప్రతినిధి సూచన

ఐక్యరాజ్యసమితి నవంబర్ 26 (పిటిఐ)

మాస్కోలో జరిగిన అణ్వస్త్ర పాటవ పరీక్షా నిషేధ ఒప్పందానికి ప్రపంచ దేశాలన్నీ కట్టుబడి వుండేట్టుగాను ఈ పరీక్షా నిషేధాన్ని భూగర్భంలో జరిగే పరీక్షలు కూడా నిషేధించేట్టుగాను. అంతర్జాతీయ సంస్థ త్వరగా విజ్ఞప్తి చేయాలని. ఐక్యరాజ్యసమితికి నేడు ఇండియా చెప్పింది.

అణ్వస్త్ర పరీక్షల నిరసనపై అసెంబ్లీ రాజకీయ కమిటీలో భారత ప్రతినిధి శ్రీ పి. త్రివేది ఉపన్యసిస్తూ ఇలా చెప్పారు:

'అణ్వస్త్రముల ఉత్పత్తి వ్యాప్తిని అరికట్టాలని మనం శాంతి సుస్థానాలు కాని ప్రస్తుత అణ్వస్త్రముల ఉత్పత్తి వ్యాప్తి కారణంగా ఉత్పన్నమౌతున్న సమస్యలను యెదుర్కొనడంలో మన మెంతమాత్రం పురోగమించలేదు'

అణ్వస్త్ర పరీక్షలపై నిరసనతో తీర్మానాలు కోరుతూ, ఇండియాతోసహా, 30 అలీన దేశాలకు పైగా, ప్రతిపాదించిన తీర్మానం ప్రస్తుతం కమిటీ పరిశీలనలో వుంది. మాస్కో ఒప్పందం చేసుకోవడంలో గల భావాన్ని ఈ ఒప్పందపు నిబంధనల్ని అన్ని దేశాలు గౌరవించాలని ఈ తీర్మానం కోరుతూంది ఈ సందర్భంలో, 18 దేశాల నిరాయుధీకరణ సంఘం స్వీయ కర్తవ్యాన్ని నిర్వహించి పరీక్షా నిషేధ ఒప్పందాన్ని సమగ్రంగా అమలుపరచడానికి అణ్వస్త్ర పాటవ పరీక్షలు ప్రపంచంలో ఎక్కడ జరపకుండా వాటిని సంపూర్ణంగా నిషేధించడానికి కృషి చేయాలనికూడా ఈ తీర్మానం పేర్కొంటూంది.

అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరపకూడదని ఐక్యరాజ్యసమితి తీర్మానములు చేసినప్పటికి ఇటి పరీక్షలు ఇంకా కొనసాగుతున్నందుకు ఈ తీర్మానంలో విచారం వెలిబుచ్చారు.

"అణ్వస్త్ర పాటవ పాక్షిక పరీక్షా నిషేధ ఒప్పందం నిషిద్ధ ప్రాంతాలను నిర్ణయించుకోవడంలో పాక్షికదృష్టిని కలిగివుండడం మాత్రమేగాక ఈ ఒప్పందానికి పార్శ్వజనినమైన అంగీకారం లభించక పోవడంవల్ల పాక్షిక ప్రయోజనమే కలుగుతూంది. ఇటువంటి అణ్వస్త్ర పరీక్షలు వాతావరణంలో మాత్రమేగాక భూగర్భంలో కూడా జరుగుతున్నాయి గత కాలంలో మనం సాధించిన విజయాలు ప్రస్తుత అస్థిత పరిస్థితిలో తీవ్రతరమైన ముప్పును ఎదుర్కొన వలసి వస్తూంది. భావి కాలంలో సంప్రదింపులను తీవ్ర ప్రమాదాన్ని ఈ అస్థిత పరిస్థితి సూచిస్తూంది కాబట్టి ఈ సమస్యలను మనం సత్వరంగాను వ్యాయమార్గాలు గుణంగాను పరిష్కరించుకోవడం మిక్కిలి అవసరమని" శ్రీ త్రివేది వక్కాణించారు.

రాష్ట్రంలో శిస్తు బకాయిలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 26

పరిశీ 1374లో రు 8 08 94 886ల భూమిశిస్తు బకాయి కిగా మరు 4 96 48,091 లు మాత్రమే వసూలు అయి 3 కోట్ల రూపాయలకుపైగా నిలచిపోయింది.

ఈ సంవత్సరం కూడా 2 కోట్ల 68 లక్షల రూపాయల శిస్తు అంకా వసూలు కావలసి ఉన్నది

ఈ వివరాలు రాష్ట్ర శాసన సభలో శ్రీ వి. పరమేశ్వరరావు శ్రీ వి. సత్యనారాయణ ప్రశ్నలకు సమాధానమిస్తూ రెవెన్యూ మంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డి తెలియజేసారు.

ఢిల్లీకి నేపాల్ రాజదంపతులఆగమనం

న్యూఢిల్లీ, నవంబర్ 26 (పిటిఐ)

నేపాల్ రాజదంపతులు 26 రోజుల అధికార పర్యటన కార్యక్రమంపై నేటి మధ్యాహ్నం ఢిల్లీకి వచ్చారు

విమానాశ్రయంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రభృతులు రాజదంపతులకు స్వాగతం ఇచ్చారు.

రాజదంపతులు విమానం దిగుతుండగా సైనికదళం వారు స్వాగత పూర్వకంగా 21 తుపాకులు పేల్చారు.

విమానాశ్రయంవద్ద చేరిన వందలాది ప్రజలు జయజయ ధ్వానాలు చేసారు.

విమానాశ్రయంవద్ద లాంఛనాలు పూర్తయిన తర్వాత రాజమహేంద్ర రాజరత్న రాష్ట్రపతి, ప్రధానితోకలిసి రాష్ట్రపతి నిలయానికి వెళ్ళారు.

గారో కొండల ప్రాంతంలో పాకిస్తాన్ కాల్పులు

షిల్లాంగ్ నవంబర్ 26 (పి. టి. ఐ)

అస్సామ్-తూర్పు పాకిస్తాన్ సరిహద్దులలో గారో కొండల ప్రాంతంలో సాయుధ పాకిస్తానీలు గతరాత్రి వందగజాలదూరం భారత భూభాగంలోకి కొచ్చుకువచ్చి, గ్రామీణ రక్షణ బృందంపై కాల్పులు జరిపారు.

3 నెలలలో రాష్ట్రానికి కేంద్రంనుండి 46వేల టన్నులధాన్యం సరఫరా

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబర్ 26

ఆంధ్రప్రదేశ్‌కు గత ఆగస్టు సెప్టెంబర్ అక్టోబర్ నెలలలో కేంద్ర ప్రభుత్వం 46 వేల ఒక మారు టన్నుల ధాన్యాన్ని సరఫరా చేసినది, ఇందులో కొంత దిగుమతి చేసుకున్న ధాన్యం మరికొంత దేశంలోనే సేకరించిన ధాన్యం

సిక్కిమ్‌లో మరోసారి చైనీస్ సైనికుల అతిక్రమణ చర్య

న్యూఢిల్లీ, నవంబర్ 26 (యు. ఎన్. ఐ.)

ఉత్తర సిక్కిమ్‌లో బోమ్‌చో అనే పోటికి పశ్చిమోత్తర దిశగా 40 మంది పాయుధ చైనీకులు 1500 గజాల దూరం చొచ్చుకుని వచ్చారు.

నిన్న మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. గత ఆరునెలలలోనూ చైనీయులు ఇలా వాలుగుపార్లు అక్రమంగా ప్రవేశించడం జరిగింది.

భారత ప్రభుత్వం నేడు ఈవిషయమై చైనీస్ రాయబార కార్యాలయానికి తీవ్ర ఆక్షేపణ తెలియజేసింది. మరోసారి ఇటువంటి సంఘటన జరగకుండా చూడాలని భారత ప్రభుత్వం చైనాను కోరినది.

పాకిస్తాన్ సైన్యాల కేంద్రీకరణ

జైపూర్, నవంబర్ 26 (పిటిఐ)

రాజస్థాన్‌లోని గంగానగర్ బార్మర్ జైసల్మీర్ సరిహద్దు ప్రాంతాలలో పాకిస్తానీ సైనికుల పాక్ దుండగుల సమీకరణ జరుగుతున్నట్టు వార్తలు వస్తున్నాయి.

పశ్చిమపాకిస్తాన్‌లోని భవాల్‌నగర్ డిబిన్‌లోకూడా పాకిస్తానీ సైనికుల కేంద్రీకరణ తీవ్రంగా జరుగుతున్నది.

పాకిస్తాన్ ఎత్తుగడలను మన సైనికాధికారులు జాగరూకతగా గమనిస్తున్నారని అధికార ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు శత్రువ్యూహాలను ఛేదించడానికి అవసరమైనచర్యలను గైకొంటున్నట్టు కూడా ఆయన చెప్పారు.

8 లక్షల 81 వేల ఎకరాలకు నీరు లభించేటట్టు

ఎడమ కాలువ త్రవ్వకం

తిరిగి సర్వేజరుగుతున్నట్టు అసెంబ్లీలో మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 26

నాగార్జునసాగర్ ఎడమ కాలువ పయే ప్రాంతాలగుండా ఎంతవరకూ తవ్వకాలలో ప్రభుత్వం ఏరిగి పరీక్ష చేయిస్తున్నదనీ ఈ నూతన పథకానికి కేంద్ర ప్రభుత్వం అంగీకారం ఇంకా రాష్ట్ర ప్రభుత్వానికి చేరలేదని రాష్ట్ర శాసన సభలో వ్యవసాయ నీటిగేషన్ మంత్రి శ్రీ ఏ సి సుబ్బారెడ్డి నేడు వెల్లడించారు

ఇంతకుపూర్వం నిర్దేశించిన ప్రకారం కాలువ ప్రస్తుతం 8 8 లక్షల ఎకరాలకు నీరు సరఫరా కాదు. ఇప్పుడు తలపెట్టిన కార్యక్రమంవలన 8 8 లక్షల ఎకరాల భూమికి అదనంగా నీరు సరఫరా అవుతుందని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు

ఈ విషయమై సభ్యుడు ఎన్. ప్రసాదరావు ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ మోషన్‌పై మంత్రి పై విధంగా పలికారు.

మొదట అనుకొన్న ప్రకారం నాగార్జున సాగర్ ఎడమ కాలువ నుంచి నీరు సరఫరా ఉంటుంది ముసేరు నదిమండి మరికొంతదూరం వరకు కాలువను పొడిగిస్తే అదనంగా 8 8 లక్షల ఎకరాలకు ఉపయోగపడుతుంది. ఈ మార్పువలన కొంత వ్యయంతో రైతులకు అధిక లాభం చేకూర్చుటానికి అవకాశముంటుందని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

అంతకుముందు మాట్లాడుతూ, ఈ మార్పువలన పాత పథకం కింద నీరు సరఫరా అయ్యే భూములకు నీరు అందకుండా పోతుందేమోనని రైతులు భయపడుతున్నారనీ శ్రీ ఎన్. ప్రసాదరావు అన్నారు

అసెంబ్లీలో సీట్లు సోదా జరగడంపై ప్రశ్నల పరంపర

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 26

రాష్ట్ర శాసనసభ సభ్యులకు, స్పీకర్‌కు, శాసన సభా భవనంలో ప్రమాదం జరిగే పరిస్థితి ఏమైనా ఉన్నదా అని, నేడు శాసన సభలో శ్రీ వంశా పత్యనారాయణ ప్రశ్నించారు.

స్పీకర్ ఆ విషయం తమకేమి తెలియదన్నారు.

హోంశాఖామంత్రి సభలో లేరు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మౌనం వహించారు.

సభ్యులు నేడు సభా భవనంలో ప్రవేశించకముందు సి ఐ. డి. అధికారులు సభాభవనంలోని కుర్చీలను, స్పీకర్ కుర్చీతోసహా, పరిశీలించటం తాము చూశామని శ్రీ వంశా పత్యనారాయణ చెప్పారు.

తాముకూడా, ఈ సంఘటన చూశామని, సి ఐ డి అధికారులను ఎందుకీ పరిశీలన అని అడిగితే భద్రతా కారణాల వలన తాము పరిశీలిస్తున్నామని చెప్పారని. శ్రీ కావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు

స్పీకర్ శ్రీ బి వి సుబ్బారెడ్డి ఈ విషయం తమకు తెలియదని అన్నారు అయినా వారి అనుమతి లేకుండా పోలీసులు కుర్చీలను ఎలా పరిశీలిస్తారని స్పీకర్ చెప్పారు

ఈవిషయమై ప్రభుత్వం సవివరంగా వివరించి చెప్పితే, తాము తమ జాగ్రత్తలో ఉంటామని పలువురు సభ్యులు అన్నారు

అందుకయినా, వివరాలు చెప్పటానికి హోంశాఖామంత్రి ఇక్కడ లేరని స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి అన్నారు

ముఖ్యమంత్రి సభలో ఉన్నారు. గాబట్టి ఆయన ఈ విషయమై వివరంగా చెప్పాలని శ్రీ వి. పరమేశ్వరరావు కోరారు

ముఖ్యమంత్రి మౌనంగా ఉండటం గమనించి, ఈ విషయమై ముఖ్యమంత్రి తగిన చర్య తీసికొంటారని తలుస్తాను అని శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు ఆయన తప్పకుండా ఈ విషయం గమనించారు. ఆయనకు కూడా ఇది ఆశ్చర్యం కలిగించే వార్త అని స్పీకర్ శ్రీ బి వి. సుబ్బారెడ్డి చెప్పారు,

అంతలో ముఖ్యమంత్రి సభనుండి వెళ్ళిపోవటం చూచిన కొందరు ప్రతిపక్ష సభ్యులు ముఖ్యమంత్రి ఎందుకు సభనుండి వెళ్ళిపోతున్నారని ప్రశ్నించారు. బహుశా ఈ విషయమై తన అసహనాయతను తెలియచ్చలేక ముఖ్యమంత్రి వెళ్ళిపోతున్నారేమో అని శ్రీ బి వి సుబ్బారెడ్డి అన్నారు.

ఇంతలోనే ముఖ్యమంత్రి తిరిగి సభలోకి ప్రవేశించి శాసన మండలి ప్రశ్నోత్తర సమయంలో పోయారు శాసనాలికి పోతున్నామని చెప్పారు.

పోలీసులు సభాభవనంలో కుర్చీలను పరిశోధించిన విషయం ఏంచెప్పారని అడిగితే కనుక్కొని చెప్తానని ముఖ్యమంత్రి ఇదులు చెప్పారు.

సినిమా డైరీ

తెలుగు

దీపక్	-	అడప్రతుకు
కమల్	-	ఇల్లాలు
రాజేశ్వరి	-	ఇల్లాలు
సాగర్	-	పతివక్కు బాయి
అంజలి	-	పతివక్కు బాయి
అశోక్	-	తూహిమెమేరిజిందగి
ప్యారడైజ్	-	తూహిమెరిజిందగి
నటరాజ్	-	అడప్రతుకు

హిందీ

ప్రభాత్	-	పక్కలోబల్లెం
మనోహర్	-	పక్కలోబలం
అలంకార్	-	జబ్ జబ్ పూల్ ఖిలె
దిల్వాడ్	-	జబ్ జబ్ పూల్ ఖిలె
జనంత్	-	పక్
అజంతా	-	పక్
లిబర్టి	-	పైపలా
మినర్వా	-	అర్జూ
జమ్‌రూద్	-	అర్జూ
రాయల్	-	పపేలి
ప్రకాశ్	-	పైపలా
అమర్	-	ఫిర్ వహీదిల్ లాయాహుం
జయ	-	జాక్పాట్

ఇంగ్లీషు

పాలెస్	-	ఓ.ఎస్.ఎస్. 117
		ఈజీ వాట్ డెడ్
నవరంగ్	-	పానిక్ ఇన్ ఖ్యాంకాక్
ప్లాజా	-	లెకెట్
డ్రీమ్‌లాండ్	-	ది బిగ్ పెరేడ్ ఆఫ్ కామెడి
ఎంపి	-	లేక్ హార్ మీ ఈజీ మెస్
లైట్ హౌస్	-	యునివర్స్ ఇన్ సైట్
టివోలి	-	మెట్రోవాక్

టి. టి. కె. ప్రకటన తీవ్రమైన విషయమని అసెంబ్లీలో వ్యాఖ్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 26

ఆంధ్రప్రదేశ్‌లో కాటక పరిస్థితులు లేవని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నిటుగా కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను డాక్టర్ బి వి యల్. నారాయణ నేడు స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు.

కేంద్ర ఆర్థికమంత్రి ఇటువంటి ప్రకటనచేయడం తీవ్రమైన విషయమని డాక్టర్ నారాయణ అన్నారు.

డెల్టా ప్రాంతంలో తప్పించి రాష్ట్రంలోని చెక్కు ప్రాంతాలలో కరువు పరిస్థితులు నిర్వీడివనసినన్న ముఖ్యమంత్రి సభలో చెప్పిన విషయాన్ని డాక్టర్ నారాయణ ఈ సందర్భంలో పేర్కొన్నారు.

వాస్తవమైతే తాను ఈ విషయాన్ని పరిశీలించగలనని స్పీకర్ శ్రీ బి వి సుబ్బారెడ్డి డాక్టర్ నారాయణకు చెప్పారు.

ముఖ్యమంత్రి విమర్శ

హైదరాబాద్ నవంబర్ 26 (పిటిఐ)

ఆర్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి లోక్ సభ ప్రశ్నోత్తర సమయంలో కరువు ప్రాంతాలను గురించిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ దేశంలోని కరువు ప్రాంతాలను పేర్కొనటంలో ఆంధ్రప్రదేశ్ ప్రస్తావిత పోవటం ఆశ్చర్యంగా ఉందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడు రాష్ట్ర శాసన మండలిలో చెప్పారు.

ఈ విషయమై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి త్వరలో ఢిల్లీ వెళ్ళనున్నారనీ అప్పుడు రాష్ట్రంలోని కరువు పరిస్థితులను గురించి కేంద్ర ప్రభుత్వానికి వివరిస్తారని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఉప్పు పరిశ్రమకు సలహాసంఘం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబర్ 25

ఆంధ్రప్రదేశ్‌లో ఉప్పు పరిశ్రమకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో ఒక ప్రాంతీయ సలహా బోర్డును నియమించినది.

ఉప్పు పరిశ్రమ కమిషనర్ ఈసంఘానికి అధ్యక్షుడు సలహా సంఘంలో ఇంతవరకు నియమితులైన సభ్యులు వీరు.

శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి (విశాఖపట్నం) శ్రీ వి. పరమేశ్వర రెడ్డి (నెల్లూరుజిల్లా) శ్రీ ఎమ్ ఎస్. మూర్తి ఎం' పి. శ్రీ బి. రాజగోపాలరావు ఎమ్ పి

అస్సాం గ్రామంపై పాకిస్తానీయుల దౌర్జన్యకాండ

న్యూఢిల్లీ నవంబర్ 26 (పిటిఐ)

తూర్పు ప్రాంతంలో పాకిస్తాన్ దౌర్జన్య చర్యలు అంతకంతకు అధికమవుతున్న విషయం ప్రభుత్వం తీవ్రంగా గమనిస్తున్నదని లోక్ సభలో రక్షణ మంత్రి శ్రీ వై బి చవాన్ నేడు చెప్పారు

అస్సాంలోని పల్సాదా గ్రామం పాకిస్తానీయులు తగులబెట్టిన సంఘటన గురించి శ్రీ హెచ్.ఎన్.కాలోక్ సభలో లేవనెత్తగా మోషన్ ప్రతిపాదించారు

అందుకు సమాధానం చెగూ పరిస్థితులను గమనించి అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసికొంటుందని రక్షణమంత్రి అన్నారు

నవంబర్ 18వ తేదీన పాకిస్తానీయులు అక్రమంగా అస్సాం సరిహద్దులలోని నలీపాడా గ్రామంలో ప్రవేశించారు ఈ గ్రామం తూర్పు పాకిస్తాన్ సరిహద్దు నుండి 1 మైలు దూరంలో భారత భూభాగంలో ఉన్నది ఆగ్రామంలో నుండి 49 కుటుంబాలను పాకిస్తానీయులు తరలించుకొని పోయారు

ఆ రాత్రి మళ్లీ ఆ గ్రామంలో ప్రవేశించి 7 ఇళ్లను పాకిస్తానీయులు తగులబెట్టారు ఈ అక్రమ చర్యలకు పాకిస్తాన్ సైనికుల మద్దతుగూడా ఉన్నదని రక్షణ మంత్రి శ్రీ చవాన్ చెప్పారు.

20 రూపాయల కొత్త నోట్లు

న్యూఢిల్లీ నవంబర్ 26 (పి టి ఐ)

20 రూపాయల విలువగల కరెన్సీ నోట్లను ముద్రించవలసినదిగా కేంద్ర ప్రభుత్వం రిజర్వు బ్యాంకును ఆదేశించటానికి నిశ్చయించిందని లోక్ సభలో నేడు ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటించారు.

20 రూపాయల నోట్లను ఎన్ని ముద్రించాలో అవసరాన్ని బట్టి రిజర్వు బ్యాంకు నిర్ణయిస్తుంది.

ప్రస్తుతం వేరే విలువలగల కొత్త కరెన్సీ నోట్లను ముద్రించే ఆలోచన ఏమీలేదని ఆర్థిక మంత్రి అన్నారు,

వచ్చే శుక్రవారం విడుదల!

వీనుల విందైన సంగీతంతో అత్యంత వినోదాన్నిచ్చే రంగుల చిత్రమని ప్రజల నందుకుంటున్న చిత్రం.....

ఉత్తమ్ చిత్ర సమర్పించు

దో దిల్

(ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: హృషీకేశ్ ముఖర్జీ

నిర్మాత: ఎన్. సి. సిప్పీ

సంగీతం: హేమంత్‌కుమార్

నటీనటులు: రాజశ్రీ, బిశ్వజీత్, ప్రాణ్, ముంతాజ్, మహమూద్

